


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 15
సంచిక : 92
పేజీలు : 3

బుధవారం,డిసెంబర్ 03, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



# కల్తీ 'పా'పాలు

• కాసుల కోసం ప్రాణాలతో చెలగాటం • పుట్టగొడుగుల్లా పాల విక్రయ కేంద్రాలు

**టీ.మీడియా,డిసెంబర్ 2,ప్రత్యేక ప్రతినిధి:** ఆరోగ్యకర జీవనానికి పాలు, పాల పదార్థాలు ఎంతో కీలకం. అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు అక్ర మార్కులు కల్తీ దందాకు తెరలేపుతున్నారు. నల్లని వన్నీ నీళ్లు, తెల్లని వన్నీ పాలు అనే చందనా పాపాల భైరవులు ప్రజారోగ్యాలపై విషం చిమ్ముతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాలవ్యాపారం పాపపు పుంతలు తొక్కుతుంది.పిల్లల నుండి పెద్దల వరకు కృ త్రిమ, రసాయనాలు కలిపే పాలు సేవిస్తూ ఆనారోగ్యాల భారిన పడుతున్నారు. కానీ ఇవేమీ మాకు పట్టవు అన్నట్లుగా అక్రమార్జన కోసం కొందరు వ్యాపారులు అమృతం లాంటి పాలను కాలకూట విషంగా మారు స్తూ కాసులు దండుకుంటున్నారు. వీరి "పా' పా లపై ప్రత్యేక కథనం..పాలను విషతుల్యం చేస్తున్న అక్రమార్కులు..కళ్ళ ముందే నకిలీ పాలను తయారు చేసే మాయల మరాఠీలు తయారయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కల్తీ కిల్లర్స్ పంజా విసురుతున్నారు. నిత్యం వాడే పాలను కల్తీ చేస్తూ రాక్షసానందం పొందు తున్నారు. ఆరోగ్యాలతో ముప్పని తెలిసినా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

గంజిపౌడర్, యూరియా, డిటర్జెంట్ లాంటి మిశ్రమాలను కలుపుతూ లీటరు పాలను 10 లీటర్లు గా మారుస్తూ లాభార్జనే ధ్యేయంగా లక్షలు సంపా దిస్తున్నారు. స్వచ్ఛమైన



గేదె పాలు అని నమ్మి కొనుగోలు చేస్తూ విని యోదారులు మోస పోతున్నారు. ఈ కల్తీ జరిగే దంతా గ్రామీణ ప్రాంతాల్లోనేనని తెలుస్తుంది.

**కల్తీకి అడ్డాగా మారిన గ్రామీణ ప్రాంతాలు.**

ఖమ్మం ,భద్రాద్రి జిల్లాల వ్యాప్తంగా పట్టణాలకు సరఫరా అయ్యే పాలు కొత్తగూడెం పాలకేం కేంద్రా నికి పెనుబల్లి, రాఘవాపురం, వేపలగడ్డ, సు జాతనగర్ నుండి సరఫరా అవుతాయి. భద్రాచలం పట్టణానికి సారపాక, రెడ్డిపాలెం, లక్ష్మీపురం నుండి, ఆశ్వా రావుపేట పట్టణానికి అచ్చుతాపురం, నారాయణపురం, తిరు మలకుంట అదే విధంగా ఇల్లందుకు సత్యనారాయణపురం, మణుగూరు పట్టణనికి ఏడూళ్ళ బయ్యారం, రామానుజవరం, చి క్కుడు గుంట, కమలాపురం గ్రామీణ ప్రాం తాల నుండి సరఫరా అవుతాయి. ఈ ప్రాంతాల్లోనే కొందరు కేటుగాళ్లు పాలను ముందు గానే కల్తీ చేసి పట్టణాలకు తరలిస్తున్న దృశ్యా లు విజయ క్రాంతి నిఘాలో బయటపడింది. ఇదిలా ఉండగా పట్టణా లకు చేరిన పాలను కేంద్రాలవ్యాపారులు వారి చాకచక్యంతో పాలపౌడర్, ఇతర కెమికల్స్ కలుపుతూ మరింత కల్తీ చే స్తున్నారని తెలుస్తుంది. పాలమాయ రోజు రో జుకు కొత్త పుంతలు తొక్కుతుంటే సం బంధిత అధికారులు తమకేమిపట్టనట్టుగా వ్యవహరించడం పట్ల ప్రజాఆరోగ్యాలపై వారికున్న విశ్వసనీయత ఎంతో తేటతెల్లమౌతుంది.

**గల్లీకో దుకాణం గేదె పాల పేరుతో విక్రయం..**


గతంలో ప్యాకెట్, పాలు పెరుగును అ మ్మే వ్యాపారులను చూసాం. జిల్లాలో లో గల్లీకో లూ జ్ పాలు, పెరుగు దుకాణాలు దర్శనమి స్తు న్నాయి. కల్తీ మాయను తెలుసుకున్న కొంద రు ప్రబుద్ధులు వ్యాపారం లాభసాటిగా ఉం డడంతో ఇదే పనిలో కొందరు పడ్డారు. విజయవాడ నుండి తెచ్చే గంజీ పౌడర్, పాల పౌడర్, కెమికల్స్ ను వేడి నీటిలో కలిపి అం దులో 10 లీటర్ల పెరుగుకు ఒక లీటరు స్వచ్ఛమైన పాలు పోసి కృత్రిమ పెరుగును, పాల ను తయారు చేస్తూ లీటర్ రూ. 60 నుండి రూ 70 చొప్పున విక్రయాలు చేస్తున్నారనే ఆరోపణలు



వినిపిస్తున్నాయి.మరోవైపు కొందరు గల్లీకి ఒక దుకాణం ఏర్పాటు చేసి గేదె పాల పేరుతో విక్రయాలు చేస్తు న్నారు. వారికి కొందరు పాల వ్యాపారులు పాలను లీటర్లలో ఆటోలు ద్వారా సరఫరా చేస్తున్నా రు. మరోవైపు ఖమ్మం ,భద్రాద్రి జిల్లాలో కొత్తగూడెం, పాల్వం చ,మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు, భద్రాచలం పట్టణాలలో కల్తీ పాల వ్యాపా రం జోరుగా

మిగతా 3లో

# అధికార పార్టీలో రెబల్స్



**అధికార పార్టీలో రెబల్స్**

**-ఎన్నికల వేడి తారాస్థాయికి చే**

**టీ.మీడియా,డిసెంబర్ 2, ముదిగొండ :** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా అధికార పార్టీ (కాంగ్రెస్)లోనే రెబల్ అభ్యర్థులు బరిలోకి దిగుతుండ టంతో పల్లె రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార పార్టీలో కలవరం అధికార పార్టీ టికెట్పై పోటీ చేసేందుకు నాయకులు పోటాపోటీగా నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే, పార్టీ మద్ద తుతో బరిలో దిగుతున్న ప్రధాన అభ్యర్థు లకు రెబల్స్ రూపంలో పెద్ద సవాలు ఎదు రవుతోంది.

**మాకు సపోర్ట్ ఇవ్వండి**

మాకు సపోర్ట్ ఇవ్వండిఅంటూ ప్రధాన అభ్యర్థులు తమ ప్రత్యర్థులను బుజ్జగించేందుకు, మద్ద తు కూడగట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ పరిణామంతో అభ్యర్థులలో కొంత ఆందోళన నెలకొంది.ఏకగ్రీవంపై 'ముడుపుల' మంత్రాంగం. కొంతమంది అవకాశవాదులు

మిగతా 3లో

# కొనసాగుతున్న పిఎల్‌జిఏ వారోత్సవాలు

**-అలర్ట్ అయిన చింతూరు పోలీస్ సిబ్బంది**

**టీ.మీడియా,డిసెంబర్2,చింతూరు:** పీపుల్స్ లిబరేషన్ గేరెల్లా ఆర్మీ వారోత్సవాలు 2వ తేది నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా చింతూరు పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. చింతూరు నుండి ఏడుగురాళ్లపల్లి మీదుగా భద్రాచలం వెళ్లే వాహనాలను కూనవరం మీదుగా మళ్ళిస్తున్నారు. అలాగే రాత్రుళ్ళు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులు రద్దయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన కుగ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరించితే తమకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్, ఏఎన్ఎస్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహార కాస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఖమ్మం అంటే కాంగ్రెస్ కంచుకోట

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలి**

**జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

**టీ.మీడియా,డిసెంబర్ 2,ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ%ా% డీసీసీ అధ్యక్షులుగా పదవీ బాధ్యత చేపట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కు, కార్పొరేషన్ లు చైర్మన్ లు రాయల నాగేశ్వర్ రావు, నాయుడు సత్యనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య కు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అనుబంధ సంఘ అధ్యక్షులకు, పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోట అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలు నేడు సజీవ సాక్షాలుగా ఉన్నాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా మరోసారి నిలపాలని కోరారు.



## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం: ఎంపీడీవో



**టీ.మీడియా,డిసెంబర్ 2,మఠంపల్లి:** మఠంపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం, అన్ని ఏర్పాట్లు చేశామని మండల అభివృద్ధి అధికారి జగదీష్ మంగళవారం తెలిపారు. గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు గాను మూడవ దశలో ఎన్నికలు జరగనున్న మఠంపల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణకు మండల యంత్రాంగం, ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉన్నారని, బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండలంలో ఏర్పాటు చేయబడిన ఐదు క్లస్టర్ పరిధిలో దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్లు దాఖలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని మఠంపల్లి మండల అభివృద్ధి అధికారి పాత్రికేయులకు తెలిపారు.



## నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ.మీడియా,డిసెంబర్ 2,ఖమ్మం:**ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూమనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంపు చేయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టడం అభినందనీయమని అన్నారు.పాఠశాల అత్యున్నత ప్రమాణాలను సాధించి, జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న ఆదర్శ పాఠశాలగా ఎదిగి, జిల్లా విద్యా అభివృద్ధి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) నే గెలిపించాలి

**పైరవీకారులకు పెత్తనం ఇస్తే కయ్యాలు పెడతారు**

**సర్పంచ్ అభ్యర్థులును ప్రకటించిన సీపీఐ(ఎం)**

**టీ మీడియా,డిసెంబర్ 02, సింగరేణి (కారేపల్లి) :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం కారేపల్లిలో మండల కమిటీ, ముఖ్య కార్యకర్త సమావేశం కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ స్థానికంగా ఏ సమస్య వచ్చినా సీపీఐ(ఎం) నాయకత్వం ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పోడు భూములు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) తోనే పేదలకు ప్రభుత్వ పథకాలు, పారదర్శక సాధ్యమని గతంలో నిరూపితం చేసిందన్నారు. పైరవీకారులకు పెత్తనం ఇస్తే గ్రామాల్లో కయ్యాలు పెట్టటం, జేబులు నింపుకోవటం చేస్తారని ప్రజలు దానిని గుర్తేరిగి అందరికి అందుబాటులో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**సీపీఐ(ఎం) అభ్యర్థుల ప్రకటన**

సింగరేణి మండలంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న గ్రామపంచాయతీలకు అభ్యర్థులను ప్రకటించారు. బాజుమల్లాయిగూడెంకు బచ్చల స్వర్ణలత, పాటిమీదిగుంపు సూరబాక ధనమ్మ, చీమలపాడు అజ్మీర జ్యోతి, బోటితండా బానోత్ కిషన్, ఎర్రబోడు వజ్జా లక్ష్మి, గాదెపాడు భూక్యా లక్ష్మన్, కోమట్లగూడెం ఈసం లక్ష్మి, విశ్వనాథపల్లి బానోత్ రవి, సింగరేణి ఇల్లంగి పిచ్చయ్య, ఉసిరికాయలపల్లి బానోత్ సరోజిని, మాధారం భూక్య రజని లను సర్పంచ్ అభ్యర్థులుగా నిలుపుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే.నరేంద్రలు తెలిపారు. బలం ఉన్న జీపీలలో అభ్యర్థులను నిలపటం, భావసారూప్యత గల పార్టీలకు మద్దతు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి తదితరులు పాల్గన్నారు.

## లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి



**టీ మీడియా,డిసెంబర్ 02, ఖమ్మం రూరల్**

లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని గుర్రాలపాడు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణం, పంపింగ్ వెల్ రోడ్డుకు చెందిన కూరపాటి వెంకటేశ్వర్లు(66) ద్విచక్రవాహనంపై బట్టల వ్యాపారం చేస్తుంటాడు. ఖమ్మం నుండి వెంకటగిరి క్రాస్ రోడ్డు మీదుగా కోదాడ క్రాస్ రోడ్డు వైపు వెళుతుండగా గుర్రాలపాడు ప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనాన్ని లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తల లారీ కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



## జీపీవోఓఏటీజీ ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవం...

**జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు**

**గౌరవ అధ్యక్షులు:షేక్ జానిమియా**





**టీ.మీడియా,డిసెంబర్ 2,ఖమ్మం:**గ్రామ పాలనా ఆఫీసర్స్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లచ్చి రెడ్డి ,సలహాదారు రామకృష్ణ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా గ్రామ పాలనా ఆఫీసర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

.గౌరవ అధ్యక్షులుషేక్ జానిమియా,జిల్లా అధ్యక్షులు: చీమల నాగేంద్ర బాబు, (ఖమ్మం రూరల్ )2. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు: మందేరుకల కోటేశ్వర రావు (ఖమ్మం రూరల్)3. ప్రధాన కార్యదర్శి: కొత్తపల్లి బాలమురళి కృష్ణ (ఖమ్మం అర్బన్ )4. కోశాధికారి: శ వజ్జ రామారావు ( కొణిజర్ల )అసోసియేట్ ప్రెసిడెంట్:1. శ్రీ చల్లా శ్రీనివాస రావు ( ఏనుకూరు )2. శ్రీ మక్కాల శ్రీనివాసరావు (కొణిజర్ల )ఉపాధ్యక్షులు:1. శ్రీ బానోత్ రామచందర్ రావు ( కొణిజర్ల )2. శ్రీ టీ.యం.యం. కిశోర్ (కొణిజర్ల )3. శ్రీ మల్లెంపాటి వెంకటేశ్వర్లు (చింతకాని )4. 5. శ్రీ కోట నరేష్ (బోనకల్)మహిళా అధ్యక్షురాలు: 1. పడిగా హైమవతి (కొణిజర్ల )బానోత్ జమ్ము (తిరుమలాయపాలెం)మహిళా ఉపాధ్యక్షురాలు:1. అంకోలు శ్రీలక్ష్మి (ఖమ్మం అర్బన్ )2. తాటి ఇందిర (కూసుమంచి )3. కుంజ రాధా రుక్మిణి ( వేంసూర్ )4. శ్రీవాణి ( కామేపల్లి )5. బానోత్ స్వప్న (తల్లాడ )సహాయ కార్యదర్శి:1. ఆది నారాయణ (ముదిగొండ )2. దన్నురి బాలరాజు (నేలకొండపల్లి )3. శ్యావత్ బంపర్ ( సింగరేణి4. బానోత్ వస్రామ్ (కూసుమంచి )ఆర్గనైజింగ్ సెక్రెటరీ:1. పద్దం వెంగళరావు (సత్తుపల్లి )2. బానోత్ ప్రసాద్ (రఘునాథపాలెం)3. గూగులోతు బాలాజీ (కూసుమంచి )4. రాగం కొండల రావు ( ఖమ్మం రూరల్ )5. అవులూరి నాగార్జున రెడ్డి ( ఎర్రుపాలెం )ప్రచార కార్యదర్శి.1. షేక్ హైమద్ ( ఖమ్మం అర్బన్ )2. బాదావత్ సురేష్ ( రఘునాథపాలెం )3. మోదుగు రవీంద్ర (మధిర )4. బొల్లేపోగు విజేత ( ముదిగొండ )5. బంక భాస్కర్ రావు (వైరా )సంస్కృతిక కార్యదర్శి 1. శ్రీ గోపోజు రాజారత్నం ( రఘునాథపాలెం)2. శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు ( సింగరేణి )

## వల్లభి వద్ద వాహన తనిఖీ

**టీ.మీడియా,డిసెంబర్2,ముదిగొండ :** మండల పరిధిలోని వల్లభి అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద సీఐ మురళి వారం దానికి నిర్వహించారు వాహనాల గుండా అక్రమమద్యం, డబ్బులను రవాణా నిఘాలు భాగంగా మంగళవారం వాహన తనిఖీ నిర్వహించారు దీనిలో భాగంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని పేరు స్టిక్కర్ ఉన్న ,కారును ఆపి వివరాలు తెలుసుకొని స్టిక్కర్ను వెంటనే తొలగించారు .దీంతో వాహన సరైన పత్రాలు కలిగి ఉండాలని సిఐ మురళి సూచించారు.





## బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన

**టి మీడియా ,డిసెంబర్ 2, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆర్థిక అక్షరాస్యత,బ్యాంకు సేవల పై నెల్లికుదురు స్టేట్ బ్యాంక్



ఆఫ్ ఇండియా ప్రతినిధులచే ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు అధ్యక్షతన మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ నవీన్ సాయి,ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, ఎకనామిక్స్ ఉపాధ్యాయులు తుమ్మ సతీష్, బ్యాంకు సేవింగ్ ఖాతా పొందడం, వినియోగించడం పై వివరించారు. సైబర్ నేరాలు అరికట్టడంలో విద్యార్థుల పాత్ర పై సోదాహరణంగా చెప్పి జాగృతం చేశారు.విద్యార్థులకు వివిధ అంశాల పైన వ్యాసరచన,బొమ్మలు గీయడం,ఉపన్యసించడం, బృంద కార్యకలాపాలు,క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికార పార్టీలో

ఈ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు చూస్తున్నారు. ముడుపుల కోసం కొందరు నాయకులు ఎదురుచూస్తున్నారు. 'ఈ ప్రయత్నాలు సఫలం అయితేనే ఏకగ్రీవానికి ప్రయత్నాలు చేద్దాం' అనే ఆలోచనలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరు, తమ ప్రయత్నాలు విఫలమై పోటీ చేయాల్సి వస్తే, 'ఖర్చుల' పేరుతో అభ్యర్థులపై గాలం వేసేందుకు సిద్ధమవు తున్నారు. ఈ అవకాశవాద రాజకీయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

**గెలుపు కన్నా... ఏకగ్రీవమే ఆనందం!**

ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఆలోచనల్లో ఒక ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. సర్పంచ్గా గెలిచిన ఆనందం కన్నా... పార్టీలో అందరి మద్దతుతో తమ అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవం చేయించు కోవడాన్నే చాలా మంది గొప్ప విజయంగా భావిస్తున్నారు. ఇది మారుతున్న మానవాళి రాజకీయ వ్యూహాలు, ఆలోచనలకు అద్దం
పడుతోంది. అభివృద్ధికి బాధ్యత వహించండి!. ఎన్నికల పోరు ఎలా ఉన్నా, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులకు ఒక ముఖ్య సందేశం ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమవంతుగా బాధ్యతగా సేవ చేసే అవకాశాన్ని ప్రజలు మీకు అందిస్తే, ఆ నమ్మకాన్ని నిల బెట్టుకుంటూ పనిచేయండి. ముదిగొండ పల్లెల్లో రగులుతున్న ఈ రాజకీయ సమరం తుది ఫలితం ఏమిటో చూడా లంటే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

## కల్తీ 'పా'పాలు

సాగుతుందని ఆరోపణలు వెల్లడౌతున్నాయి.గ్రామీణ ప్రాంతాల నుండి పా ల వ్యాపారులు పట్టణాలకు ఎగుమతి చే స్తున్న పాలన్ని పట్టణాలు చేరి విషతుల్యం అ వుతున్నాయి. పాల కేంద్రాల వ్యాపారులువి ష రసాయనాలను, పాలు చిక్కబడేందుకు యూరియా లాంటి మిశ్రమాలను కలుపు తూ ప్రజల ప్రాణాలతో చెలగామాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పశువులు పాలు ఎక్కువగా ఇవ్వడానికి గతంలో యూరియాను పశుదాణాలో కలిపేవారు.ప్రస్తుతం పద్ధతి మార్చి పాలల్లోనే యూరియాను కలుపుతూ లక్షలు వెనకేసుకుంటున్నారు కొంద రు ప్రభుద్దులు. దీంతో వయస్సు పై బడిన వారు, రోగ నిరోదక శక్తి తక్కువగా ఉండే వారు ఈ పాలను సేవిస్తే అనారోగ్యపాలౌతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పట్టించు కోని సంబంధిత అధికారులుసంవత్సరాలుగా ఈ కల్తీ పాల విక్రయాలు చేస్తున్న ప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడం పలు అను మానాలకు తావిస్తుంది. జిల్లాలో ప్రతి నియోజ కవర్గంలో పట్టణాలకు పాలు సరఫరా చేసేవ్యాపారులు గ్రామీణ ప్రాంతాలనే కేంద్రం గా చేసుకుని కల్తీ పాలను తయారు చేస్తున్నారని సమాచారఈ వ్యాపారా లపై అధికారులు దృ ష్టి సారించకపోవడం తో కల్తీ దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా వీరాజిల్లుతోంది.

# యస్.బి.ఐ.టి. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.ధాత్రి జన్మదిన వేడుకలు

**టి మీడియా , డిసెంబర్ 2 , ఖమ్మం:**స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) అటానమస్. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి జన్మదినాన్ని మంగళ వారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ డా? ధాత్రి స్వయం పర్యవేక్షణలో నడిపించబడుతున్న కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగము సాధించిన విశేష విజయాలను ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం 400 పైగా ప్లేస్మెంట్స్, కార్పోరేట్ కంపెనీల స్కిల్ ట్రైనింగ్స్, పారిశ్రామిక ఇంటర్న్ షిప్స్ సి.ఆర్.టి. ప్రోగ్రామ్స్ లో తనదైన ముద్ర వేసారని తెలిపారు. ఇటీవల ఐ.బి.యమ్. వారు 2025-26 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో బెటర్ పెర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూషన్ గా యస్.బి.ఐ.టి. కి అవార్డు ప్రధానం చేయటం, మరియు ఐ.సి.టి. వారిచే ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు పొందటం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. కళాశాలకు యు.జి.సి వారి ద్వారా వచ్చిన 10 సంవత్సరాల అటానమస్ హోదా అనుగుణంగా వ్యాల్యూ యాడెడ్




మరియు యాడ్ఆన్ కోర్సులను నిర్వహిస్తునట్లు దానిలో భాగంగా 55 మంది విద్యార్థులు ప్రముఖ సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించటం మా శ్రమకు నిదర్శనమని చెప్పారు.కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య డా.ఎం ధాత్రికి శు భాకాంక్షలు తెలియచేస్తూ సంస్థ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవలను ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం డా? ధాత్రి చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు కోడింగ్, సి.ఆర్.టి. ట్రైనింగ్, ఉద్యోగ నైపుణ్యాలను అందించటంలో అత్యుత్తమ నిపుణులైన ట్రైనర్స్ ను ఏర్పాటు చేసి కళాశాలకు ప్లేస్మెంట్స్ను అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కళాశాల సీనియర్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ గ్లోరి తమ



పూర్వ విద్యార్థి అయిన ధాత్రిని అభినందిస్తూ మెడికల్ పీ.జి పూర్తి చేసి ప్లేస్మెంట్స్ నిర్వహణలో కళాశాలను ముందుకు తీసుకెళ్ళడం చూసి గర్వంగా ఉందన్నారు. తదనంతరం నిర్వహించిన కళాశాల పురోగతిని, అభివృద్ధి కార్యక్రమాలను యస్.బి.ఐ.టి. సక్సెస్ మీట్ 2025 లో ప్రదర్శించారు. కళాశాల సిబ్బంది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల మధ్య కేక్ కటింగ్, శు భాకాంక్షలు,అభినందనలతో ఈ వేడుకలు ఉల్లాసంగా ముగిసాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, విభాగాధిపతులు డా? అమిత్ బింధాజ్, డా? చరణ్ సింగ్, డా? సుప్రియ, డా? స్ఫూర్తి, డా? పద్మావతి, డా? మురళీ మోహన్, డా? ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత పాల్గొన్నారు.




## ప్రచారం లో దూసుకుపోతున్న సదర్ లాల్

**టీ మీడియా, డిసెంబర్ 2, అశ్వాపురం :** మేజర్ పంచాయతీ అయిన అశ్వాపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు సదర్ లాల్ ప్రచారం లో తన దైన



స ్ ట ం ు ల ్లో దూసుకుపోతున్నారు,గ్రామపంచాయితీ ప్రజల బాధలు,అవసరాలు, తెలిసిన నేత, కార్మిక రాజకీయాలలో తలపండిన అనుభవజ్ఞుడు గుడ్ మార్నింగ్ అశ్వాపురం అని తెల్లవారుజామునే గ్రామంలో ప్రతీ వార్డు తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతూ పాదయాత్ర చేస్తున్నారు, తన శ్రీమతి మరియు గత సర్పంచ్ శారద స్ఫూర్తి తో గ్రామం లో మిగిలిన సమస్యలను పరిష్కరించటమే తన ధ్యేయం అని పొద్దు పొద్దున్నే పంచాయతీలో గల పలు కాలనీల్లో కలయతిరిగి ఓటర్లను కలిసి వాళ్ళ సమస్యలను తెలుసుకొని , మీ సమస్యలకు పరిష్కారం నా గెలుపు అని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు.తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి హషిత,కొమరం కౌసల్య,గుర్రం త్రివేణి, నూకల లింగయ్య,సవలం అనిల్,నాయకులు వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు,తాడబోయిన వెంకటేశ్వర్లు,వలబోజు మురళీకృష్ణ, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, చుంచు ప్రదీప్ పాల్గొన్నారు



## విధుల్లోనే సింగరేణి కార్మికుడు మృతి

**టీ.మీడియా,డిసెంబర్ 2,ఇల్లెందు :** సింగరేణి ఇల్లెందు జెకె5 ఓసిలో విధులు నిర్వహిస్తుండగానే గుండెపోటుకు గురై సింగరేణి కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి జెకె 5 ఓసిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న పాల్వాయి శ్రీనివాసులు (59) ఎప్పటిలాగే మంగళవారం డ్యూటీకి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు.



## విద్యాసంస్థల అధ్యక్షులుగా యర్రా సాయి ప్రవీణ్

**టీ మీడియా,డిసెంబర్ 02, సింగరేణి (కారేపల్లి) :** ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల సింగరేణి డివిజన్ కార్యదర్శిగా కారేపల్లి కి లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ యర్రా సాయి ప్రవీణ్ను ఎన్నుకున్నారు. మంగళవారం లిటిల్ స్టార్ స్కూల్లో సమావేశం జరిగింది. ఈసమావేశంలో ప్రయివేట్ గుర్తింపు పొందిన పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా గుర్తింపు పొందిన విద్యాసంస్థల అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ నిరుద్యోగులు ఉండి ఉపాధి



అవకాశాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకవెళ్లి పరిష్కరించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో విద్వాన్ హైస్కూల్ కరస్పాండెంట్ జేమ్స్ చాకో, మాంటిస్సోరి కరస్పాండెంట్ మినీ జోజో, భాగ్యనగర్ స్కూల్ కరస్పాండెంట్ అరండకల్ మహేష్, కేవీ విద్యాలయం కరస్పాండెంట్ వాంకుడోత్ కోటేశ్వరరావు, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు, సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ శేషు కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికుల నిరవధిక సమ్మె

**టీ.మీడియా,డిసెంబర్ 2,కల్లూరు :**మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కొరకు సమ్మె నోటీసులు మున్సిపాలిటీ కమిషనర్ కు మంగళవారం అందించారు. గత ఆరు నెలలుగా మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఆరు నెలలు పూర్తయిన




కూడా వేతనాలు అందకపోవటంతో సమ్మె నోటీసును మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ నాగేశ్వరరావుకు కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ 79 లక్షలు ఉండగా ఒక్కొక్కరికి 87000 రావాల్సి ఉంది కార్మికులు వేతనాలు రానందున అప్పుల పాలై కుటుంబాలు భారంగా మారాయని గతంలో జిల్లా కలెక్టర్ ,సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే లకు, వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా స్పందన లేకపోవడంతో మంగళవారం నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని సుమారుగా 100 మంది కార్మికులు గత ఆరు నెలలుగా పస్తులు ఉంటూ కుటుంబం గడవక అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారని 18వ తేదీ నుండి విధులు పూర్తిగా బహిష్కరిస్తూ సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గత్యంతరం లేక నిరవధిక సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు జిల్లా నాయకులు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజీర్మియా, ప్రకాష్, చింత పంటి శ్రీను, సుధాకర్, ప్రవీణ్ ,నరసింహారావు యశోద ,సీతమ్మ, చింతపల్లి శీను బాబు గౌడ్ మణిరాజు చార్లెస్చి చిన్న లతోపాటు తదితరులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.